**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.22-06-2020న సోమవారం సాయంత్రం గం.05-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/10- విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా వివిధ ప్రదేశములలో చెత్తను తరలించే డంపర్ బిన్ లను నిత్యం పర్యవేక్షణ చేయుటకు CC కెమెరాలను ఏర్పాటు చేయవలసినదిగా అధికారులు ఆదేశించి యున్నారు. అధికారుల ఆదేశాలనుసారం డంపర్ బిన్ ఏర్పాటు చేసిన 140 ముఖ్యమైన ప్రదేశములలో CC కెమెరాలను (ఆఫ్–గ్రిడ్ సెక్యూరిటీ వైర్లెస్ వీడియో సర్వేలెన్స్ కెమెరాలను, కేబుల్స్ మరియు క్లంప్స్) అమర్చుటకు కావలిసిన పరికరములతో లోకల్ కొటేషన్స్ ద్వారా అంచనాలు క్రింది విధముగా రుపొందిచడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరము | ఒక్కొక్క కెమెరా ఖర్చు | టాక్స్ లు మరియు ఇతరములు | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | ఆఫ్–గ్రిడ్ సెక్యూరిటీ వైర్లెస్ వీడియో సర్వేలెన్స్ కెమెరాలు | **రూ.**29,764.00<br>140 x 29764= 4166960.00 | రూ.8,33,040.00 | **రూ.50,00,000.00** |
| **(అక్షరాల యాభై లక్షలు మాత్రమే)** | | | | |

కావున పైన పేర్కొనబడిన విధంగా వివిధ ప్రదేశములలో డంపర్ బిన్ లను నిత్యం పర్యవేక్షణ చేయుటకు 140 ముఖ్యమైన ప్రదేశములలో CC కెమెరాలను (ఆఫ్–గ్రిడ్ సెక్యూరిటీ వైర్లెస్ వీడియో సర్వేలెన్స్ కెమెరాలను, కేబుల్స్ మరియు క్లంప్స్) అమర్చుటకు అంచనాలు ఆమోదమునకు మరియు టెండర్లు పిలిచి వినియోగించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.E3-107106/2020)

2/11- విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగం అద్దె ప్రాతిపదికన వాటర్ ట్యాంకర్లను నగరములోని 3 సర్కిల్‌లలో ట్రాఫిక్ ప్రాంతములో గల ఐలాండ్ లలో మరియు సెంట్రల్ డివైడర్లు మొదలైన వాటికి క్రమం తప్పకుండా నీటిని అందించుటకు మరియు స్ప్రే ట్యాంకర్లను మోటార్ తో కలిపి సర్కిల్-1, 2 & 3 ప్రాంతాలలో పచ్చదనం నిర్వహణ కోసం ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం అద్దె వాటర్ ట్యాంకర్ల కాల పరిమితి ముగిసినది. కావున అసిస్టెంట్ డైరెక్టర్ హార్టికల్చర్ వారు హార్టికల్చర్ విభాగంలో పచ్చదనం యొక్క నిర్వహణకు 8నెం.లు వాటర్ ట్యాంకర్లను మరియు 4 నెం.లు స్ప్రే ట్యాంకర్లను మోటార్ తో కలిపి ఒక సంవత్సర కాలానికి వినియోగించుటకు టెండర్లు కోరియున్నారు.

ఇందు మూలముగా అధికారుల ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగమునకు అద్దె ప్రాతిపదికన 8నెం.లు వాటర్ ట్యాంకర్లను మరియు 4 నెం.లు స్ప్రే ట్యాంకర్లను మోటార్ తో కలిపి ఒక సంవత్సర కాలానికి వినియోగించుటకు అంచనా ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము |
|---|---|---|
| 1 | A) 4000 లీ // సామర్థ్యము గల వాటర్ ట్యాంకర్ల అద్దే ప్రాతిపదికన విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో డ్రైవర్, సహాయకుడు మరియు ఇంధన ఛార్జీలు మరియు ఇతర అన్ని యాదృచ్ఛిక ఛార్జీలు సహా (అధికారులు నిర్దేశించిన విధంగా వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ తప్పక అందించాలి) | 87,33,720.00 |
| | **(8 వాటర్ ట్యాంకర్లకు X 365 రోజులు / 8 ట్రిప్స్ = 23,360 ట్రిప్స్**<br>**23,360 ట్రిప్స్ x రూ. 234.75 ఒక ట్రిప్ కు = రూ. 54,83,760.00** | |
| | B) 4000 లీ // సామర్థ్యము గల వాటర్ స్ప్రే ట్యాంకర్లకు పంప్ సెట్‌తో కలిపి అద్దే ప్రాతిపదికన విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో డ్రైవర్, సహాయకుడు మరియు ఇంధన ఛార్జీలు మరియు ఇతర అన్ని యాదృచ్ఛిక ఛార్జీలు సహా (అధికారులు నిర్దేశించిన విధంగా వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ తప్పక అందించాలి) | |
| | **(4 వాటర్ స్ప్రే ట్యాంకర్లకు X 365 రోజులు / 7 ట్రిప్స్ = 10,220 ట్రిప్స్**<br>**10,220 ట్రిప్స్ x రూ. 318/- ఒక ట్రిప్ కు = రూ. 32,49,960.00** | |
| | **మొత్తము** | **87,33,720.00** |
| | **Or say** | **87,34,000.00** |

కావున 1 సంవత్సరాల కాలపరిమితికి అద్దె ప్రాతిపదికన హార్టికల్చర్ విభాగంలో పచ్చదనం యొక్క నిర్వహణకు 8నెం.లు వాటర్ ట్యాంకర్లను మరియు 4 నెం.లు స్ప్రే ట్యాంకర్లను మోటార్ తో కలిపి టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ. **87,34,000.00** పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను అనుమతిని కొరుతూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.V1-111058/2020)

3/12- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉత్పత్తి అగుచున్న నిర్మాణం మరియు కూల్చివేత వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయుటకు గాను Construction and Demolition Waste Processing Plant ను అజిత్ సింగ్ నగర్ నందు ఏర్పాటుచేయుటకు, స్వచ్చాంధ్ర కార్పోరేషన్ వారు ప్రతిపాదన కోసం అభ్యర్ధన (RFP) ద్వారా, M/s VVD Constructions Ltd., Bengaluru వారిని ఎంపికచేసి, లేఖ నెం.60 (2)/SAC/C&D/2016, తేదీ 06-03-2017 ద్వారా తెలియపర్చినారు.

సదరు ఏజెన్సి వారికి, విజయవాడ నగర పాలక సంస్థ యందు గల అజిత్ సింగ్ నగర్ నందు గల 3.50 ఎకరముల స్థలమును కేటాయించుటకు మరియు ప్లాంటును నెలకొల్పి ప్రాజెక్టును అమలు చేయుటకు కౌన్సిల్ వారు C.R నెం.162, తేదీ 15-09-2017 ద్వారా అనుమతి మంజూరు చేసియున్నారు. తదుపరి ఆ సంస్థ తమ కాంట్రాక్టును M/s Pro Enviro, C&D Waste Management Pvt. Ltd., Vijayawada వారికీ బదిలీ చేయగా, స్వచ్చాంధ్ర కార్పోరేషన్ వారు ఆమోదించియున్నారు.

సదరు ఏజెన్సీ వారు ఈ ప్రాజెక్టు ను చేపట్టు విధి విధానములను తెలియచేస్తూ, డిజైన్ చేసి నిర్మించి నిర్వహించి బదిలీ చేయు పద్ధతి (DBOT) ద్వారా, పెర్ఫార్మన్స్ సెక్యూరిటీ క్రింద రూ.50 లక్షలు చెల్లించి మరియు 3.50 ఎకరముల స్థలము యొక్క లీజ్ రెంట్ కొరకు, మొదటి సంవత్సరానికి రూ.152,460/- చొప్పున ప్రతి సంవత్సరము 5% పెరుగుదలతో, 20 సంవత్సరాల

కాలానికి విజయవాడ నగర పాలక సంస్థ వారితో 23-11-2017 తేదీన కన్సెషనైర్ అగ్రిమెంట్ చేసుకొని ఉన్నారు. తదుపరి 23-11-2018 నుండి ప్రాసెసింగ్ ను ప్రారంభించినారు.

ఇందులో, క్లైమ్డ్ వేస్ట్ (claimed waste) ను ప్లాంటు వద్దకు తరలించుటకు మరియు ప్రాసెసింగ్ చేయుటకు అగు ఖర్చును ప్రైవేటు / పబ్లిక్ భవన యజమానుల నుండి వసూలు చేసుకొను విధముగా మరియు అన్క్లైమ్డ్ వేస్ట్ (unclaimed waste) ను ప్రాసెసింగ్ చేయుటకు ఒక టన్నుకు రూ.324/- చొప్పున (సేకరణ రవాణా చార్జీలు అదనం) సదరు కంపెనీకి చెల్లించవలెనని, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ (SAC) వారు తమ లేఖ నెం.60 (2)/SAC/C&D/2016, తేదీ 06-03-2017 ద్వారా తెలియచేసినారు.

అందుపై సదరు ఏజెన్సీ వారు, తాము చేసిన పనికి, అనగా జనవరి,2019 నుండి జనవరి,2020 వరకు సేకరించి ప్రాసెసింగ్ చేసిన క్లైమ్డ్ వేస్ట్ (claimed waste) సుమారు 1526.28 MT నకు **రూ.3,89,491/-** లు; సెప్టెంబర్,2018 నుండి జనవరి,2020 వరకు సేకరించి ప్రాసెసింగ్ చేసిన అన్ క్లైమ్డ్ వేస్ట్ (unclaimed waste) సుమారు 30094.13 MT నకు **రూ.92,57,054/-** లు చెల్లించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థను కోరియున్నారు.

అగ్రిమెంటు నిబంధనల ప్రకారము, ఏజెన్సీ వారు సమర్పించిన 30094.13 MT అన్ క్లైమ్డ్ వేస్ట్ ను ప్రజారోగ్య విభాగమువారు ధృవీకరించి ఉన్నారు. సదరు అన్క్లైమ్డ్ వేస్ట్ (unclaimed waste) పరిమాణం, క్లైమ్డ్ వేస్ట్ (claimed waste) కన్నా, ఎన్నో రేట్లు అధికముగా ఉన్నందువల్ల, టౌన్ ప్లానింగ్ విభాగం వారిని తనికీ చేయవలసినదిగాను మరియు ఆ నిర్ణీత సమయములో ప్రజలనుండి వసూలు చేసిన జరిమానా వివరములు కోరుట జరిగినది.

ఇందు విషయమై కౌన్సిలు వారి ముందుకు ఈ క్రింది విషయములు తీసుకు రావడమైనది.

(1) అన్ క్లైమ్డ్ వేస్ట్ (unclaimed waste) ను ప్రాసెసింగ్ చేయుటకు ఒక టన్నుకు రూ.324/- చొప్పున స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ (SAC) వారు తమ లేఖ నెం.60 (2)/SAC/C&D/2016, తేదీ 06-03-2017 నిర్ణయించి ఉన్నారు. సదరు రేటును, అగ్రిమెంటు మొదలైన తారీకు నుండి అగ్రిమెంటు పూర్తి అగు వరకు మునిసిపల్ సాధారణ నిధుల నుండి M/s Pro Enviro, C&D Waste Management Pvt. Ltd., Vijayawada వారికి చెల్లించుటకు, ప్రభుత్వ అనుమతి పొందవలసి ఉన్నది.

(2) C.R నెం.162, తేదీ 15-09-2017 నందు, ప్లాంటును నెలకొల్పి ప్రాజెక్టును అమలు చేయుటకు, 3.50 ఎకరముల స్థలమును ఏజెన్సీ వారికి కేటాయించుటకు తీర్మానించి ఉన్నారు. లీజు పద్ధతిపై, స్థలమును కేటాయించుటకు కౌన్సిలు వారికి మూడు సంవత్సరాలకు మించి అధికారము లేనందున, అగ్రిమెంటు ప్రకారము ప్రాజెక్టును అమలు చేయుటకు 20 సంవత్సరాల కాలానికి ఏజెన్సీ వారికి స్థలము యొక్క లీజు కొనసాగించుటకు గాను, ముందస్తుగా నగరపాలక సంస్థ తీసుకున్న చర్యను ప్రభుత్వమువారు ధృవీకరించవలసి ఉన్నది.

పైన తెలిపిన (1) మరియు (2) అంశములు, అనగా ప్రజా పయోజనముల దృష్ట్యా ముందస్తుగా నగరపాలక సంస్థ తీసుకున్న చర్యలను, ధృవీకరించు నిమిత్తము ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుటకు తయారు చేసిన కౌన్సిలు ప్రియాంబులు ఆమోదం కొరకు సమర్పించడమైనది.

(ఆర్.సి.ఇ9-135529/16)

4/13- విజయవాడ నగరపాలక సంస్థ తూర్పునియోజకవర్గమునకు 2017-18 సంవత్సరం SC-SP గ్రాంటు క్రింద 2582.47 లక్షలు vide Roc No 3509/2017/B-27,Dt 26-09-2017 Proceedings of the Director of Municipal Administration, Gorantla Andhra Pradesh,Guntur వారు మంజూరు

చేసినారు. ఆకేటాయింపులు నుండి 3వ డివిజన్ నందు గల క్రీస్తురాజపురం రోడ్డునకు హాట్ మిక్స్ పద్ధతిన అమ్మ కళ్యాణ మండపం నుండి మైత్రి నగర్ జంక్షన్ వరకు తారు రోడ్డు వేయుటకు గాను రూ 700.00 లక్షలు తో అంచనాలు తయారు చేసి e-procurement ద్వారా ది 18-12-2017 న ECV value రూ.5,79,09,469/-తో టెండర్లు పిలవగా M/s రాఘువ ప్రాజెక్ట్ కనస్ట్రక్షన్ ప్రైవెట్ లిమిటెడ్ విజయవాడ వారు తక్కువకు కోట్ చేసియున్నారు. COT వారు ది.23-02-2018న M/s రాఘువ ప్రాజెక్ట్ కనస్ట్రక్షన్ ప్రైవెట్ లిమిటెడ్ విజయవాడ వారి టెండర్ ను ఆమోదించి పంపియున్నారు.

తదుపరి M/s. రాఘువ ప్రాజెక్ట్ కనస్ట్రక్షన్ ప్రైవెట్ లిమిటెడ్ విజయవాడ వారు VMC తో ది.23-05-2018న అగ్రిమెంట్ కాబడియున్నారు. ఈ పనిని 9 నెలల కాల వ్యవధిలో పూర్తి చేయవలసి వుండగా సదరు కాంట్రాక్టరు గారు ఈ పనిని ది 27-11-2019 న పూర్తి చేసి యున్నారు. ఈ పనికి సంబంధించి చేసిన పని విలువ రూ.4,97,39,727/- ఈ పనికి సంబందించి 2వ మరియు పార్టు బిల్లు రూ.1,50,46,872.00 లకు ది 07-11-2019న PAO ఆఫీసు వారికి పంపియున్నాము. నిధుల కొరత వల్ల బిల్లు చెల్లించియుండలేదు. తదుపరి కాంట్రాక్టరు గారి విన్నపము మేరకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనరు గారు పై వర్కునకు సుమారు గా రూ 260.00 లక్షలకు నిధులు మంజూరు చేయవలసినదిగా కమిషనరు మరియు డైరక్టరు,మున్సిపల్ అడ్మిస్ట్రేషను ఆంధ్రప్రదేశ్ గుంటూరు వారికి LrNoRoc No VMC-RWORD (BT)/6/2020,EE-3,VMC, 22-05-2020 లేఖ ద్వారా కోరి యున్నారు. వర్కు డీవియేషను పూర్తి చేసి 3rd ఫైనల్ బిల్లు చేసి రూ 1,90,66,398.00 లు 21/05/2020న SE జిఏఆర్ఐ కార్యాలయమునకు పంపియున్నారు.

పై లేఖకు ప్రతిగా కమిషనరు మరియు డైరక్టరు, మున్సిపల్ అడ్మిస్ట్రేషను ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారు2020-2021 ఆర్థిక సంవత్సరంనకు గాను SC-SP గ్రాంటు క్రింద ఎటువంటి కేటాయింపులు లేవని కావున ఈపనికి సంభందించిన రూ.260.00 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఆఫీసు ప్రొసెజరు ప్రకారం తగు చర్యలు తీసుకొనవలసినదిగా Lr. No.3539676/2020/B3 తేదీ 10-06-2020 న లేఖ ద్వారా తెలియజేసినారు.

కావున 3వ డివిజన్ నందు గల క్రీస్తురాజపురం రోడ్డునకు హాట్ మిక్స్ పద్ధతిన అమ్మ కళ్యాణ మండపం నుండి మైత్రి నగర్ జంక్షన్ వరకు తారురోడ్డు పనికిగాను 2 వ పార్ట్ బిల్లు రూ 1,50,46,872.00 మరియు 3 వ పార్ట్ మరియు ఫైనల్ బిల్లు రూ 1,90,66,398.00 మొత్తం రూ 3,41,13,270.00లను SC-SP నందు నిధులు లేనందున CDMA వారి వుత్తర్వులు అనుసరిస్తూ విజయవాడ నగర పాలక సంస్థ వారి జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(Rc.EE-III/137471/17)

5/14- కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలనా విభాగం వారి సర్క్యులర్ నెం C.No.6018/2015-B4, Dt.17.12.2019 ద్వారా 14వ ఆర్థిక సంఘం 2019-2020 సంవత్సరమునకుగాను రూ.117,88,23,929/- బేసిక్ గ్రాంట్ కేటాఇంచడమైనది. విజయవాడ నగరపాలక సంస్థవారి C.R No-106 తేదీ10.01.2020 ద్వారా ఎంపిక చేసి పంపిన మొత్తము 292 పనులకు ADPని,CDMA వారికి సమర్పించగా వారి ఉత్తర్వుల సంఖ్య.5946/2016-B4-BG07, తేదీ23-01-2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ వారు చేపట్టు 292 పనులను మంజూరు చేసి యున్నారు . స్థానిక నాయకుల అభ్యర్ధన మేరకు పని ఆవశ్యకతను పరిగణించి 70వ సంఖ్య పనిని “Providing Paver Blocks and CC Pavement to widening portion of Fun Times road

from Gurunanak Road Pantakalava Road both sides, in Division No.08"ను మార్పు చేస్తూ ఆ మొత్తం నకు రామలింగేశ్వర నగర్ నందు నూతనముగా నిర్మించిన రిటైనింగ్ వాల్ కు అనుసంధానము గా వరధ నీరు పోవుటకు డ్రైన్ నిర్మించుటకు అంచనాలను తయారుచేసి ఈ క్రింద ఉంచటమైనది.

ఇందు నిమిత్తము రామలింగేశ్వర నగర్ రిటైనింగ్ వాల్ కు అనుసంధానము గా డ్రైన్ నిర్మించుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద ఉంచటమైనది.

రద్దు పరచవలసిన పని వివరములు:

| Sl. No. | Div. No. | Name of Work | Estimate Amount Rs in Lakhs. |
|---|---|---|---|
| 1 | 2 | Providing Paver Blocks and CC Pavement to widening portion of Fun Times road from Gurunanak Road Pantakalava Road both sides, in Division No.08 | 175.00 |
| | | | 175.00 |

రద్దుపరచవలసిన పని స్థానం లో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఎపింక చేసిన పనుల వివరములు.

| Sl. No | Div. No | Name of Work | Estimate Amount Rs in Lakhs |
|---|---|---|---|
| 1 | 15 | Construction of Strom water drain from Sai Ram Cut pieces Road to Rudrabhoomi along Retaining wall in Ramalingeswara nagar in Division No 15 | 175.00 |
| | | | 175.00 |

కావున పై తెలిపిన రామలింగేశ్వరనగర్ నందు డ్రైన్ నిర్మించుటకు తయారుచేసిన అంచనాలు 14వ ఆర్థిక సంఘం 2019-2020వ సంవత్సరమునకు గాను బేసిక్ గ్రాంట్ ద్వారా రద్దు పరచవలసిన 70వ సంఖ్య పని అంచనాలు రూ.1,75,00,000/-(ఒక కోటి డబై ఐదు లక్షలు) నిధుల స్థానంలో మంజూరు చేయుటకు ప్రభుత్వం వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-110978/2020)

6/15- విజయవాడ నగరపాలక సంస్థ తూర్పు నియోజకవర్గమునకు 2015-16 సంవత్సరం SC-SP గ్రాంటు క్రింద 1974.60 లక్షలు vide Roc No 9092/2014/B3-36, Proceedings of the Director of Municipal Administration, Andhra Pradesh, Hyderabad Dt.31-12-2015న మంజూరు చేసినారు. ఆ కేటాయింపుల నుండి 4 వ డివిజన్ యారం వారి వీధి కొండ ప్రాంతమందు కళ్యాణ మండపం నిర్మించు పనికి గాను రూ 125.00 లక్షలు తో అంచనాలు తయారు చేసి కౌన్సిల్ నందు C.R.No/533, dt.29-1-2016న ఆమోధిచబడినది. తదుపరి e-procurement ద్వారా టెండర్లు పిలవగా శ్రీ ఏ.దుర్గావేణుగోపాలరావు గారు కాంట్రాక్టరు గారు టెండరు పొంది 1-12-2017న రూ.1,18,38,951/-లకు అగ్రిమెంటు కాబడియున్నారు.

సదరు కాంట్రాక్టరు గారు ఈ పనిని ది21-09-2017న పూర్తి చేసి యున్నారు. పని పూర్తి చేసిన విలువ రూ 1,18,80,543/-లు తదుపరి final Bill ను Rs 43,51,389 లకు 20/03/2019 న PAO ఆఫీసు వారికి సమర్పించినాము. నిధుల కొరత వలన బిల్లు చెల్లించియుండలేదు. తదుపరి కాంట్రాక్టరు గారి విన్నపము మేరకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనరు గారు పై వర్కునకు నిధులు మంజూరు చేయవలసినదిగా కమిషనరు మరియు డైరక్టరు, మున్సిపల్ అడ్మిన్ట్రేషను ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారికి Lr.No.Roc.No.VMC-R-WORD (BT)/6/2020,EE-3,VMC, తేది.22-05-2020 లేఖ ద్వారా కోరియున్నారు.

పై లేఖకు ప్రతిగా కమిషనరు మరియు డైరక్టరు, మున్సిపల్ అడ్మిన్ట్రేషను ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారు 2020-2021 ఆర్థిక సంవత్సరంనకు గాను SC-SP గ్రాంటు క్రింద ఎటువంటి కేటాయింపులు లేవని కావున ఈపనికి సంభందించిన రూ 43.51 లక్షలు విజయవాడ నగర పాలక జనరల్ ఫండ్స్ నుండి ఆఫీసు ప్రొసీజరు ప్రకారం తగు చర్యలు తీసుకొనవలసినదిగా Lr.No. 3539676/2020/B3, తేది.10-06-2020 న లేఖ ద్వారా తెలియజేసినారు.

కావున 4 వ డివిజన్ యారం వారి వీధి కొండ ప్రాంతమందు కళ్యాణ మండపం పనికి గాను రూ 43.51 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(Rc.EE-III/101325/2016)

7/16- కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలనా విభాగం వారి సర్క్యులర్ నెం C.No. 6018/2015-B4 Dt.17.12.2019 ద్వారా 14వ ఆర్థిక సంఘం 2019-2020 సంవత్సరమునకుగాను రూ.117,88,23,929/- బేసిక్ గ్రాంట్ కేటాయించడమైనది. విజయవాడ నగరపాలక సంస్థవారి C.R. No.106, తేది.10.01.2020 ద్వారా ఎంపిక చేసి పంపిన మొత్తము 290 పనులకు ADPని, CDMA వారికి సమర్పించగా వారి ఉత్తర్వుల సంఖ్య. 5946/2016-B4-BG07, తేది. 23-01-2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ వారు చేపట్టు 290 పనులను మంజూరు చేసి యున్నారు. స్థానిక నాయకుల అభ్యర్థన మేరకు పని ఆవశ్యకతను పరిగణించి 67వ సంఖ్య పనిని "Providing white top Road (CC Road) with Hot Process to 5-13 bus route from A.S Rama Rao Road to National Highway Service road in Division No.08"ను మార్పు చేస్తూ ఆ మొత్తం నకు BT రోడ్డు వేయుటకు అంచనాలను తయారుచేసి ఈ క్రింద ఉంచటమైనది.

**రద్దు పరచవలసిన పని వివరములు:**

| Sl. No. | Div. No. | Name of Work | Estimate Amount Rs in Lakhs |
|---|---|---|---|
| 1 | 8 | Providing white topped road (CC Road) with Hot Process to 5-13 bus route from A.S Rama rao Road to National Highway Service road in Division No.08 | 96.00 |
| | | | **96.00** |

రద్దుపరచవలసిన పని స్థానం లో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఎంపిక చేసిన పనుల వివరములు.

| Sl. No | Div. No | Name of Work | Estimate Amount Rs in Lakhs |
|---|---|---|---|
| 1 | 8 | Providing BT Road with Hot Process to 5-13 bus route from A.S Rama rao Road to National Highway Service road in Division No.08 | 96.00 |
| | | | **96.00** |

కావున పై తెలిపిన BT రోడ్డు వేయుటకు తయారుచేసిన అంచనాలు 14వ ఆర్థిక సంఘం 2019-2020వ సంవత్సరమునకు గాను బేసిక్ గ్రాంట్ ద్వారా రద్దు పరచవలసిన 67వ సంఖ్య పని అంచనాలు రూ.96,00,000/- (తొంభై ఆరు లక్షలు) నిధుల స్థానంలో మంజూరు చేయుటకు ప్రభుత్వం వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-103070/2020)

8/17- Read the Office note that out of the 14 shop rooms in the Vijayawada Municipal Corporation Commercial Complex situated at Saibaba Temple road, Patamata, the lease period of 25 years pertaining to 12 shop rooms was completed and the lessees were issued notices to vacate the shop rooms and to hand over the leased premises and those shops have to be allotted through Tender-cum-Open Auction.

In terms of the Rule 12-A of Receipts and Expenditure Rules, 1968, the lease of buildings or terraces of buildings, shops or godowns, and of the lands belonging to the Municipal Council, the Municipal Council may fix a reasonable lease period and monthly rent and put to public auction the amount of non-refundable deposit amount.

In terms of G.O. Ms.No.56, M.A & UD Department, dt. 05-02-2011, the monthly rent has been calculated on capital value as per Registration Department and also as per the prevailing market value and out of them, the monthly rent calculated on capital value as per Registration Department is found higher than the rent calculated as per prevailing market value i.e. Rs.14,408/- per month for each shop in an extent of 130 Sq.ft. On allotment of the shops, the lease period will be for 3 years and on fulfilling the agreement conditions, the lease will be renewed on the request of the lessees for every 3 years upto a maximum period of 25 years.

Read the Office proposal for fixation of Non-refundable Deposit Amount of Rs.5,18,688/- equal to 36 months rent arrived on capital value as fixed by the Registration Department as upset value of Non-refundable Deposit Amount to conduct Tender-cum-Open Auction for allotment of shop rooms in the afore said shopping complex on lease.

(N5-110031/2020 – E.No.847528)

9/18- Read the G.O.Ms.No.279 MA & UD Department, dt.31-12-2015, in which the Government has issued Operational Guidelines for shifting from Manpower Outsourcing (Worker) to Work Outsourcing System for effective implementation of Solid Waste Management in a systematic manner with reference to source segregation, collection and transportation of solid waste in supersession of all Government Orders, Circular instructions issued previously on entrustment of workers and outsourcing maintenance of sanitation in the ULBs.

Also read the Circulars Roc.No.13709/2015-M3, dt.24-09-2019 and dt.07-11-2019, in which the Commissioner & Director of Municipal Administration has issued instructions to entrust the Sanitation Workers attendance and Wages Management Services to Town Level Federations on payment of 0.50% Service Charges, where the Service Providers engaged under G.O.Ms.No.279 MA & UD Department, dt.31-12-2015 have been withdrawn their services in the ULBs.

In this regard, the following is submitted for kind perusal.

1. In VMC, the sanitation work is being run with the DWCUA / CMEY Workers and as per the Operational Guidelines for Micro Planning, Work Rationalisation and Outsourcing of Work Packages was not implemented in terms of G.O.Ms.No.279, MA & UD (B2) Department, dt.31-12-2015, keeping in view the protests made by the Workers Unions.

2. Hence, the subsequent orders issued vide Circular Roc.No.13709/2015-M3, dt.24-09-2019 and dt.07-11-2019 for entrusting the Sanitation Workers attendance and Wages Management Services to Town Level Federations on payment of 0.50% Service Charges could not be implemented.

3. The Government of India in its revised Operational Guidelines issued under Deendayal Antyodaya Yojana - National Urban Livelihoods Mission (DAY-NULM) vide F.No.K-11/12/2017-UPA-III (E-3146312), dt.18-07-2018.

4. Under the said guidelines in Para No.1.3, the GOI instructed that SHGs may consists of 10 to 20 members and in case of persons involved in Vulnerable occupations like Rag Pickers, Rickshaw Pullers, Sanitation Workers, etc., activity based SHGs of Male Members may also be formed and the objective is to organise all the Urban poor families into SHGs, however, those areas may be taken up first where Urban poor are concentrated.

5. At present, there are 465 DWCUA / CMEY Groups comprising of 3,128 Sanitation / Horticulture Workers + 361 Substitute Workers are being engaged during the absence of those workers to duty.

6. As per the norms, every DWCUA group shall consist of 10 members and CMEY group shall consist of 5 – 10 members.

7. According to the no. of total workers i.e., 3,128 + 361 = 3,489, there shall be around 350 groups. But, at present, 465 groups are existing in VMC.

8. Huge no. of complaints are being received from the DWCUA / CMEY Workers, complaining that their wages are not being paid properly, delaying the payments, reporting various disputes in taking the new members into the groups and about the non-working of the President and Secretaries of the groups.

9. Further, in certain SHGs, the Presidents / Secretaries are not working as Sanitation Workers and after crediting of the salaries of the group members, those Presidents / Secretaries are delaying their salaries disbursement abnormally and put the actual sanitation workers to hardship.

10. Some of the SHGs are existing with the sanitation workers and some of the members are not working as sanitation workers. In those groups, in the event of sanctioning Bank Linkage Loans, the sanitation workers who discharge their duties will be paid salaries and those amounts will be credited to the group common account. If the idle members in the group fail to repay the Monthly Loan Instalment, those amounts are being recovered from the salaries of the members who are working as sanitation workers.

11. Due to receipt of various complaints regularly, the Administration is facing much embarrassing situation in solving those problems on regular basis.

12. It is also been reported by various members of the DWCUA / CMEY groups that the Presidents / Secretaries are demanding huge amount for taking new members into their groups.

13. Thus, the very purpose of upliftment of weaker / vulnerable section people is being defeated.

14. In case of in the event of illhealth or crossing 60 years of age, it is being very difficult to replace their family members as group members, due to raising of various objections by the Presidents / Secretaries, who are not actually discharging the duties as sanitation workers.

15. Hence, to overcome the afore said problems, it is better to reorganise the groups with the existing group members who are actually working as sanitation workers, duly taking the substitutes in place of the members not discharging the sanitation duties.

16. If the reorganised groups are formed as TLFs and the salaries disbursement is entrusted to them, they will also get 0.50% Service Charges, which can be used for their welfare.

17. Due to formation as TLFs, the salary disbursement process will be simplified and it will ensure prompt and timely payment of salaries to all the sanitation workers being the members of the groups.

18. Further, the members who are being shown as workers and are not discharging duties in the field can be identified and fake workers can be removed from duties.

19. It will also curtail the interference of 3rd parties in the group activities and it will ensure self sustainability of the group members.

20. Due to formation of TLFs, the pressures and unreal demands from the Workers Unions can also be reduced considerably.

21. If a Monitoring Committee is constituted with the Project Officer (UCD), CMOH and the Presidents and Secretaries of the newly formed TLFs, the actual problems of the sanitation workers can be resolved easily.

Therefore, read the office proposal to reorganise the existing DWCUA / CMEY groups into Male / Female SHGs as per NULM guidelines and to form as TLFs with reorganised groups and to entrust them the salary disbursement work on payment of Service Charges @ 0.50% on the invoice amounts.
(Rc.U1-138473/2019)

10/19- సి.డి.యం.ఎ. వారి ఉత్తర్వులు నెం.5946/2016/B4-BG07, తేది.23.01.2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు, పౌర సౌకర్యాల మెరుగుదల కొరకు 14 వ ఆర్థిక ప్రణాళిక సంఘము ADP గ్రాంట్ 2019-20 ద్వారా మంజూరు చేసియున్నారు. సదరు నిధుల ద్వారా ఎంపిక చేసిన మొత్తమునకు 292 పనులను మంజూరు చేసి యున్నారు. అందులో 25 వ సంఖ్య పని కొరకు " 32,34, 35, మరియు 37 వ డివిజన్లలో చిట్టినగర్ జంక్షన్ నుండి గణపతి రావు రోడ్డు జంక్షన్ (నెహ్రు విగ్రహము) వరకు వైట్ టోపింగ్ రోడ్డు వేయుటకు మరియు ఫుట్ పాత్ వేయుటకు రూ.3.50 కోట్ల మంజూరు చేసి యున్నారు.

**పట్టిక:1**

| వ. సంఖ్య | డివిజన్ నెం. | మంజూరు చేసిన పని పేరు | అంచనా మొత్తము రూ. కోట్లలో |
|---|---|---|---|
| 1 | 32,34, 35,37 | Providing White Topping Road (CC Road) including Footpaths from Chittinagar Junction to Ganapathi rao road Junction (Nehru Statue), in Division Nos.32,34,35 & 37. | రూ.3.50 కోట్లు |

పైన తెలిపిన పనిని రెండు సార్లు టెండర్లు పిలవటం జరిగినది, ఎ కాంట్రాక్టర్ ను టెండర్ దఖాలు చేయని కారణముగా మరియు వైట్ టోపింగ్ రోడ్డు వేయుటకు మెషినరీ కదలికలు కష్టముగా ఉండుట వలన మరియు ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సి.సి. రోడ్డు వేయుటకు ఈ క్రింది పనిని ప్రతిపాదించటమైనది.

**పట్టిక:2**

| వ. సంఖ్య | డివిజన్ నెం. | ప్రతిపాదన చేసిన పని పేరు | అంచనా మొత్తము రూ. కోట్లలో |
|---|---|---|---|
| 1 | 32,34, 35,37 | Providing CC pavement & Footpath from Chittinaga junction to Ganapathi rao road junction (Nehru statue) in Division nos.32,34,35, & 37. | రూ.3.50 కోట్లు |

కావున, పట్టిక-1 నందు తెలిపిన పనిని రద్దు పరచి, సదరు పనికి బదులుగా రూ.3.50 కోట్లతో, పట్టిక-2 నందు తెలిపిన పనికి పౌర సౌకర్యాల మెరుగుదల కొరకు మంజూరు చేయబడిన 14వ ఆర్థిక ప్రణాళిక సంఘము ADP గ్రాంట్ 2019-20 నుండి చేపట్టుటకు ప్రభుత్వము వారికి పరిపాలనామోదము నిమిత్తము పంపుటకు వ్రాసిన కౌన్సిల్ వారి ప్రియంబులు ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(ఆర్.సి.ఇ6-102940/2020)

11/20- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన లోకల్ కోర్టుల యందు కేసులు వాదించుటకు గాను మరియొక స్టాండింగ్ కౌన్సిల్ ను నియమించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరిన ఈ ఆఫీసు వారి లేఖ నెం.ఆర్.సి.యల్3-122362/18, తేది.14-12-2019 ను చదవటమైనది.

అందుపై, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు తమ ఉత్తర్వులలో విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన లోకల్ కోర్టుల యందు కేసులు వాదించుటకు గాను, శ్రీ పిల్లా రవి, అడ్వకేట్ గారిని స్టాండింగ్ కౌన్సిలుగా చార్జ్ తీసుకొనిన నాటి నుండి 3 సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దు పరచుట ఏది ముందు అయితే అప్పటి వరకు నియమించుచూ జి.ఓ.ఆర్.టి. నెం.66 లా (జి) డిపార్ట్మెంట్, తేది.25-02-2020 ను జారీ చేసినారు. జి.ఓ.ఆర్.టి. నెం.798 లా డిపార్ట్మెంట్, తేది.02-05-2007 ప్రకారము అడ్వకేటు ఫీజులు చెల్లించవలసియున్నది.

జి.ఓ.ఆర్.టి. నెం.66 లా (జి) డిపార్ట్మెంట్, తేది.25-02-2020 గల ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డ్ చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.L3-122362/18)

12/21- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 42వ డివిజన్ నందు వున్న న్యూ హెచ్.బి. కాలనీ బ్లాక్ నెం.12 మరియు 450 Sq.ft బిల్డింగ్స్ ఏరియాలలో గల ఖాళీ స్థలములను పార్కులుగా అభివృద్ధి చేసి, ఆచుట్టు ప్రక్కల నివసించు ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశముగా ఏర్పాటు చేయుటకు, పార్కును అభివృద్ధి చేయవలసినదిగా గౌ॥ దేవాదాయ శాఖా మాత్యులు, ఆంధ్రప్రదేశ్ వారు కోరియున్నారు.

అందుపై, సదరు ఖాళీ స్థలములను పార్కులుగా అభివృద్ధి చేయుటకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనరీ కార్పోరేషన్ వారి ద్వారా తయారు చేయబడిన డిజైన్స్ ననుసరించి, ఈ క్రింది అంచనాలను తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Development of landscape (Softscape & Hardscape) works in new H.B. Colony rear side of Block no.12 (0.76 Acre) in 42nd Division. | 70.00 |
| 2 | Development of landscape (Softscape & Hardscape) works in new H.B. Colony front side of Block no.12 (1.40 Acre) in 42nd Division. | 67.00 |

సదరు పనులకు ఎదురుగా చూపబడిన ప్రకారము అంచనా విలువలు సాదారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనలు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

(Rc.U7-PD-III (Parks) 111075/2020)

13/22- విజయవాడ నగరపాలక సంస్థ గొల్లపూడి బైపాస్ రోడ్ వెంబడి - సితార సెంటర్ మరియు ఎట్కిన్ సన్ స్కూల్ రోడ్డుల మధ్య, ఉత్తరము వైపు గల రోడ్డు మార్జిన్ ఆక్రమణలకు, అధిక వాహన కాలుష్యము గురి కాకుండాను సదరు స్థలమునకు ఫెన్సింగ్ మరియు గ్రీనరీ ఏర్పాటు చేయవలసి యున్నది.

అందుపై, సదరు స్థలమును అభివృద్ధి చేయుటకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనరీ కార్పోరేషన్ వారి ద్వారా తయారు చేయబడిన డిజైన్స్ ననుసరించి, ఈ క్రింది అంచనాలను తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Development of green belt along North side of Gollapudi Bypass road in between Sithara centre and Atkinson school road. | 107.50 |
| 2 | Providing Fencing with MS Angulars, Flats and GI Chain Link Mesh for Green Belt along North side of Gollapudi Bye Pass Road in Between Sitara Jn. and Atkinson School Road for development of Green Belt. | 112.00 |

సదరు పనులకు ఎదురుగా చూపబడిన ప్రకారము అంచనా విలువలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు ప్రతిపాదనలు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది. (Rc.U7-PD-III (Parks) – 111082/2020)

14/23- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగము ప్రాజెక్టు డివిజన్స్ పరిధిలో JnNURM పథకము క్రింద చేపట్టబడిన వివిధ పనులలో పూర్తి కాబడినవి మరియు పూర్తి అగు దశలో వున్న వివిధ పనులకు చెల్లించవలసిన కాంట్రాక్టు బిల్లులు పెండిగులో వున్నవి. 2017 సం. నందు JnNURM పథకము ముగించినట్లుగా Mo&UD, GoI వారు లేఖ సంఖ్య K-14012/39(16)/ 2006-NURM-II, మార్చి 2017 తెలియజేసినందున సదరు పథకము నందు చేపట్టబడిన పనులకు నిధులు నిలిపివేసినందున, ఈ దిగువ తెలిపిన పనులకు గాను ఆయా పనులకు ఎదురుగా చూపబడిన ప్రకారము ఇంకనూ బిల్లులు చెల్లించవలసి వున్నది.

| Sl. No. | Name of work | Estimate Amount | Contract agency | Amount to be release to contractor | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Providing UGD facilities to G+3 pattern Housing Blocks in Package-4 at Ajithsingh Nagar Rc.E12-144750/2016 | 34,19,000 | M/s BSR Infra., Vijayawada | 4,82,854 | 3rd & Final bill. Bill at A.O office for payment |
| 2 | Providing UGD facilities to G+3 pattern Housing Blocks in Package-5 at Ajithsingh Nagar. Rc.E12-144751/2016 | 34,19,000 | M/s BSR Infra., Vijayawada | 93,245 | 3rd & Final bill. Bill at A.O office for payment |
| 3 | Providing Doors & Window shutters to Package-4 of G+3 pattern houses under JnNURM-BSUP Housing Project at Ajithsingh Nagar, Vijayawada Rc.E12-147175/2016 | 48,75,000 | M/s BSR Infra., Vijayawada | 20,53,433 | 3rd & Final bill. Bill at A.O office for payment |
| 4 | Providing Doors & Window shutters to Package-5 of G+3 pattern houses under JnNURM-BSUP Housing Project at Ajithsingh Nagar, Vijayawada Rc.E12-147176/2016 | 48,75,000 | M/s Sri Vijaya Durga Constructions, Vijayawada | 8,31,074 | 3rd & Final bill. Bill at A.O office for payment |
| 5 | Providing Water Sump & Providing Pump set facilities to the G+3 pattern houses constructed at Sriram Energy Plant, Ajithsingh Nagar, Vijayawada for Package-4 (12-Blocks) Rc.E12-143678/2016 | 70,00,000 | M/s BSR Infra., Vijayawada | 5,00,000 | Final Bill to be paid |
| 6 | Providing Water Sump & Providing Pump set facilities to the G+3 pattern houses constructed at Sriram Energy Plant, Ajithsingh Nagar, Vijayawada for Package-5 (12-Blocks) | 70,00,000 | M/s KPR Constructions, Hubli | 12,09,941 | Final Bill to be paid |
| 7 | Construction of G+3 pattern Houses under JnNURM-BSUP at Ajithsingh Nagar near Sriram Energy Plant (Balance work), Package-4. Rc.E12-152696/2015 | 9,20,00,000 | M/s Master's Constructions, Ongole | 70,02,736 | 10th & Final Bill |
| 8 | Construction of G+3 pattern Houses under JnNURM-BSUP at Ajithsingh Nagar near Sriram Energy Plant (Balance work), Package-5. Rc.E12-152697/2015 | 9,45,00,000 | M/s Master's Constructions, Ongole | 75,85,881 | 10th & Final Bill |

| Sl. No. | Name of work | Estimate Amount | Contract agency | Amount to be release to contractor | Remarks |
|---|---|---|---|---|---|
| 9 | Providing Electrical wiring to Package-4 of G+3 pattern houses under JnNURM-BSUP Housing Project at Ajithsingh Nagar, Vijayawada (Rc.E12-147177/2016) | 33,10,000 | Sri Ch. Venkata Ramana, | 25,37,874 | 2nd & Final Bill |
| 10 | Providing Electrical wiring to Package-5 of G+3 pattern houses under JnNURM-BSUP Housing Project at Ajithsingh Nagar, Vijayawada (Rc.E12-147178/2016) | 33,10,000 | Sri Ch. Venkata Ramana, | 21,52,544 | 2nd & Final Bill |
| 11 | Providing Water supply distribution system to G+3 pattern houses constructed at Sriram Energy plant, Ajithsingh Nagar, Package-1 to 7 i.e. 2688 DUs (DPR Rs. 97.98 Cr.) & Packages 7 & 8 i.e. 512 houses (DPR Rs. 97.97 Cr.) at old STP and Vambay colony side, Ajithsingh Nagar. | 1,15,00,000 | M/s Velko Infratek Projects Pvt. Ltd., Vijayawada | 61,85,841 | 2nd & Final Bill |
| 12 | Providing Electrification to the houses G+3 pattern at Excel Plant compound under JnNURM Project in Vijayawada (Rc.E3-116427/2012) | 1,46,80,000 | Sri Ch. Venkata Ramana, | 45,00,000 | 1st & Final Bill |
| 13 | Providing Sewer lines, Collection well cum Pump house with pumpsets (balance work) in Farmers layout at Jakkampudi (Rc.E12-162923/2014) | 47,00,000 | M/s Velko Infratek Projects Pvt. Ltd. | 2,27,107 | 3rd & Final Bill |
| 14 | Construction of G+3 pattern Houses under JNNURM Project At Jakkampudi Package-11 (Rc.E12-138853/08) | 9,98,40,000 | M/s APR Projects | 58,80,909 | 17th & final bill to paid on completion of balance works |
| 15 | Construction of G+3 pattern Houses under JNNURM Project At Jakkampudi Package-13 (Rc.E12-138858/08) | 9,98,40,000 | M/s APR Projects | 31,83,809 | 17th & final bill to paid |
| 16 | Providing water sump & Pumpset facilities to the G+3 pattern houses constructed at Jakkampudi Package-11 (Rc.E12-115189/10) | 25,90,000 | M/s APR Projects | 6,09,937 | Final bill to paid on completion of balance works |
| 17 | Providing water sump & Pumpset facilities to the G+3 pattern houses constructed at Jakkampudi Package-13 (Rc.E12-115191/10) | 25,90,000 | M/s APR Projects | 7,70,027 | Final bill to paid on completion of balance works |
| 18 | Construction of Housing Scheme under G+3 pattern at Jakkampudi Package - 1 (14 blocks x 32 = 448 houses) (Rc. E12-157399/2008) | 9,69,28,000 | M/s KCP Projects Ltd., Hyderabad | 84,28,000 | Final bill to be paid |
| 19 | Construction of Housing Scheme under G+3 pattern at Jakkampudi Package - 2 (12 blocks x 32 = 384 houses) (Rc. E12-157409/2008) | 9,69,28,000 | M/s Swarna Constructions | 59,52,000 | Final bill to be paid |
| 20 | Providing 300mm dia SWG sewer lines at New R.R.Pet Package-3 (Rc.E12-127086/10) | 8,20,000 | Sri Govind | 4,48,524 | Final bill to be paid |
| 21 | Providing water sump & Pump set facilities to G+3 pattern houses at New R.R.Pet, Package-3 E12-126421/10 | 33,50,000 | M/s KCP Projects Ltd., Hyderabad | 7,95,816 | Final bill to be paid |
| 22 | Providng 600mm dia D.I. pumping main from Market area pumping station to STP at Jakkampudi. E9-128167/09 | 5,98,00,000 | M/s.M.A.Waheed Engineers & Contractors, Hyd. | 70,98,000 | Work completed, final bill submission is under process |
| 23 | Providing 450mm dia. D.I K9 Pumping Main from Kabela pumping station to STP at Jakkampudi. E9-131612/08 | 2,23,00,000 | M/s.M.A.Waheed Engineers & Contractors, Hyd. | 20,67,000 | Work completed, final bill submission is under process |
| 24 | Providing Collection Net work, Pumping main and Sump cum Pump house at Nagarjuna Nagar, Kamineni Nagar, Currency Nagar. (Sector - 1) E9-23178/04 | 2,95,20,000 | M/s. Gondwana Engineers Pvt., Ltd., | 30,00,000 | Work completed, Deviations to be regularised. Final bill to be submitted. |
| 25 | Providing 600 mm dia DI pumping main from Block 6(A) sump to Ramalingeswara Nagar STP. E9-45671/07 | 2,86,00,000 | Sri V. Rama Rao | 25,89,000 | Work completed, deviations to be regularised, final bill to be |

| Sl. No. | Name of work | Estimate Amount | Contract agency | Amount to be release to contractor | Remarks |
|---|---|---|---|---|---|
| | | | | | submitted. |
| 26 | Providing Sewer collection network and Pumping station in Zone - IV of Kabela area. E9-106704/08 | 5,86,00,000 | M/s. Shri ram EPC Ltd., | 39,80,000 | Work completed, deviations to be regularised, final bill to be submitted. |
| 27 | Providing collection network & pumping station in Zone-V, Market area. E9 - 106705/08 | 7,76,40,000 | Sri V.Sanjeeva Reddy | 5,65,000 | Work completed, final bill submission pending due to commissioning of sewer network |
| 28 | Construction of Sump cum Pumping Station for Block-6(A) near Green Lands Hotel. E9-23868/07 | 1,12,00,000 | Sri V. Rama Rao | 12,36,000 | Work completed, deviations to be regularised, final bill to be submitted. |
| 29 | Providing UGD Net Work at Rama Krishna Puram area. E9-52867/07 | 1,38,10,000 | Sri V. Rama Rao | 7,24,000 | Work completed, deviations to be regularised, final bill to be submitted. |
| 30 | Design,Fabrication,Supply, Delivery, erection and Commissioning of required capacity pump sets with Motors and required accessories to Market area D.P. station. (Rc.E9-128169/2009) | 1,75,00,000 | M/s Hydro Electrical Systems, Chennai | 21,00,000 | Pump sets erection completed. Commissioning to be completed. |
| 31 | Providing Sewer Collection network to Gunadala & Veterinary Colony, and Constructio of Pumping Station and Laying of Pumping Main with D.I Pipes. E9-46736/07 | 7,26,50,000 | Sri V. Rama Rao | 50,00,000 | Work completed, deviations to be regularised, final bill to be submitted. |
| 32 | Providing Collection network and pumping station in Zone - I & III, H.B.Colony & Bhavani puram areas. E9-106699/08 | 9,96,00,000 | Sri V.Sanjeeva Reddy | 1,38,32,000 | Work completed, final bill submission pending due to commissioning of sewer network |
| 33 | Providing 450mm dia. K9 Pumping main from H.B Colony pumping station to STP at Jakkampudi. E9-131610/08 | 3,40,00,000 | M/s.M.A.Waheed Engineers & Contractors. Hyd. | 21,94,000 | Work completed, final bill submission is under process |
| 34 | Supply and errection of required capacity pump sets with required specials to phase I DP Stations Karakatta, Kabela & Ayodhya Nagar. E9-147935/08 | 1,76,62,000 | M/s. Sri Ravi Enterprises, Vijayawada. | 18,35,000 | Work completed, final bill submission is under process |
| 35 | Construction of Retaining wall on River side of Ramalingeswara Nagar STPs to protect from Krishna River floods. Rc.E9-164154/2010 | 7,14,00,000 | M/s. APR Projects Pvt. Ltd., Hyderabad. | 69,36,000 | Work completed, final bill submission is under process |
| 36 | Design, Construction, Operation and Maintenance of 20MLD Sewage Treatment Plant at Singh Nagar with UASBR technology. E.E-V - 131346/2009 | 15,00,00,000 | Sri V.Sanjeeva Reddy | 46,20,000 | Work completed, final bill for O & M to be submitted. |

| Sl. No. | Name of work | Estimate Amount | Contract agency | Amount to be release to contractor | Remarks |
|---|---|---|---|---|---|
| 37 | Design, Construction, Operation and Maintenance of 20MLD Sewage Treatment Plant at Jakkampudi, Vijayawada with UASBR technology. E9-156749/2009 | 15,00,00,000 | M/s RAMKY Infrastructure Ltd., Hyderabad. | 1,06,53,000 | Work completed, O & M is in progress. |
| | | | **Total** | **12,98,60,552** | |

సదరు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు బిల్లు చెల్లింపులు కొరకు ఒత్తిడి చేయుచున్నారు. అగ్రిమెంట్ ప్రకారము పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించవలసి యున్నది. మరియు సదరు బిల్లుల చెల్లింపుల విషయమై కోర్టు వివాదములు కూడా ఏర్పడుచున్నవి.

పైన తెలుపబడిన పనులకు గాను JnNURM నిధుల లభ్యత లేనందున, పాక్షికముగా పూర్తి చేయబడిన పనులు మరియు పూర్తి కాబడిన పనులు ప్రజా వినియోగము లోనికి వచ్చియున్నందున, పైన చూపబడిన పనులకు, ఆయా పనులకు ఎదురుగా చూపబడిన ప్రకారము బిల్లులు చెల్లించుటకు నిధులు మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.నెం.ఇ.E12-144750/2016)

15/24- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వారు ప్రొసీడింగ్స్ నెం. C.No.5946/2016-B4-BG07, తేది:23-01-2020 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 14వ ఆర్థిక సంఘు 2019-20 వ సంవత్సరము బేసిక్ గ్రాంట్ నిధులు **రూ.117,88,23,929/-** నకు వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) అప్రూవల్ చేయుట జరిగినది. వాటి నుంచి IEC Activities (1%) కొరకు **రూ.117,88,239**/-, Capacity Building (1%) **రూ.117,88,239**/- కొరకు కేటాయించుచూ మిగిలిన **రూ.115,52,47,451/-** నకు 290 పనులకు ఆమోదం తెలిపియున్నారు.

అందుపై, సదరు పనులు చేపట్టబడి వివిధ దశలలో ఉన్నవి. అయితే ప్రస్తుతము కరోనా వ్యాప్తిలో ఉన్నందువలన, ప్రభుత్వ ఆదేశములమేరకు అత్యవసరంగా AMRUT పథకం అమలవుచున్న (32) నగరములలో క్రిమెటోరియములు ఏర్పాటు చేయవలసిందిగాను, అందుకు గాను 14వ ఆర్థిక సంఘు 2019-20 వ సంవత్సరము బేసిక్ గ్రాంట్ నిధులు ఉపయోగించుకొనవలసినదిగా కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వారు ఆదేశించియున్నారు మరియు వారు తమ లేఖ నెం. C.No.8399/2020/B4, తేది:17-05-2020 ద్వారా, విడుదల చేయబడిన సదరు నిధులు మొత్తము **రూ.84,98,85,000/-** లో, Engineer-in-Chief (PH) వారి అంచనా మేరకు రెండు ఎలక్ట్రికల్ క్రిమెటోరియంలకు అగు ఖర్చు **రూ.247,00,000/- నకు** కౌన్సిలువారి తీర్మానంతో సవరించిన వార్షిక అభివృద్ధి ప్రణాళిక (Revised ADP) తయారుచేసి పంపవలసినదిగా ఆదేశించియున్నారు.

కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశానుసారముగా ఈ క్రింది అయిదు పనులు రద్దుచేసి, వాటి స్థానములో రెండు ఎలక్ట్రికల్ క్రిమెటోరియములు; అనగా ప్రస్తుతము నగరపాలక సంస్థ అధీనములో వాడుకలో ఉన్న కృష్ణలంక భ్రమరాంబపురంలో గల స్వర్గపురి ఎలక్ట్రికల్ క్రిమెటోరియము ఆవరణలో అదనంగా ఇంకొకటి, విద్యాధరపురములోని హిందూ శ్మశానవాటిక వద్ద మరొకటి చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

**రద్దు కోసం ప్రతిపాదించిన పనులు:**

| Sl No.of the Work in ADP | Description of the work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 104 | Providing Painting, Compound wall, Water Level Indicator, Lightening Arrestor, Levelling of Site etc. to 1477 KL GLSR at Ramaraj Nagar, in Division No.33. | 15,00,000 |
| 106 | Providing Painting, Compound wall, Water Level Indicator, Lightening Arrestor, etc. to 900 KL & 455 KL GLSRs at Scavengers Colony/Ambedkar Colony & Gollapalem Gattu, in Division No.36 & 37. | 20,00,000 |
| 111 | Providing Painting, Compound wall, Water Level Indicator, Lightening Arrestor, Levelling of site etc. to ORRS 455 KL GLSR, in Division No.40. | 15,00,000 |
